రైతులందరికీ రుణమాఫీ చేయాలి

- రైతుల సమస్యలు పరిష్కరించమంటే ముందస్తు అరెస్టులా
- రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి

హాలియా : బీఆర్ఎస్ నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేసిన పోలీసులు

నార్కట్‌పల్లి : బీఆర్ఎస్ బీజేపీ నాయకులను అరెస్ట్ చేసిన పోలీసులు

తిప్పర్తి : బీఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేసిన పోలీసులు

మిర్యాలగూడ, సెప్టెంబర్ 19: రైతులందరికీ రుణమాఫీని అమలు చేయాలని రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రుణమాఫీ కాని రైతులతో హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌ను ముట్టడించాలనే బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు రైతుసంఘం నాయకులు, రైతులు గురువారం చలో హైదరాబాద్ కార్యక్రమానికి సిద్ధమయ్యారు. దాంతో వారు వెళ్లకుండా పోలీసులు జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్, రైతుసంఘం, బీజేపీ నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేశారు. చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డిని పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వాటిని అమలు చేయడం లేదన్నారు. రైతుల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ రైతులతో కలిసి ప్రజాభవన్‌కు వెళ్లాలని పిలుపునిస్తే అక్రమంగా అరెస్ట్ చేయడం సరికాదన్నారు. రైతుల ప్రయోజనాలను దెబ్బతీసేలా వ్యవహరించిన ఏ ప్రభుత్వం కూడా మనుగడ సాధించలేదన్నారు. రాష్ట్రంలో ఇంకా 22లక్షల మందికి రుణమాఫీ కావాల్సి ఉందని, ఈ విషయమై సీఎం రేవంత్‌రెడ్డి ఇంతవరకు స్పష్టత ఇవ్వలేదన్నారు. వానకాలం వరినాట్లు పూర్తయినప్పటికీ రైతుభరోసా అందలేదని, దాంతో పంట పెట్టుబడి కోసం రైతులు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.

పలువురి ముందస్తు అరెస్ట్

సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు, సీపీఎం నాయకుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మట్టి మనిషి పాండురంగారావును కూడా పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. వేములపల్లిలో బీజేపీ మండల అధ్యక్షుడు చిర్రసాంబమూర్తి, నాయకులు పెదమాం వెంకన్న, సత్యనారాయణయాదవ్, కర్ర దామోదర్‌రెడ్డి, భాగ్యరాజ్‌ను కూడా అరెస్ట్ చేశారు.

- నార్కట్‌పల్లి : బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్‌రెడ్డి, చెర్వుగట్టు మాజీ సర్పంచ్ మల్గ బాలకృష్ణతో పాటు పలువురు నాయకులను, బీజేపీ నేతలను పోలీసులు అరెస్టు చేశారు.
- శాలిగౌరారం : బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బైరు నాగరాజుగౌడ్, నాయకులు చెవుగోని అశోక్, లోకాని వెంకన్న, అక్కెనపెల్లి లింగయ్య, జెర్రిపోతుల కృష్ణ, బొడ్డు విజయ్ కుమార్, దార అశోక్, గుండ్ల రవి, నాగార్జున, మందుల అనిల్, రోషయ్యను శాలిగౌరారం పోలీసులు అరెస్ట్ చేశారు.
- త్రిపురారం : మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కామెర్ల జానయ్య, జంగిలి శ్రీనివాస్, సీపీఎం మండల కార్యదర్శి దైద శ్రీనును పోలీసులు అరెస్ట్ చేశారు.
- మాడ్గులపల్లి : సీపీఎం మండల సహాయ కార్యదర్శి పుల్లెంల శ్రీకర్‌తో పాటు పలువురు నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో దేవిరెడ్డి మల్లారెడ్డి, చారి, ముత్తారెడ్డి ఉన్నారు.
- చందంపేట(దేవరకొండ) : రైతు రుణమాఫీలో స్పష్టతనివ్వాలని కోరుతూ ప్రజాభవన్ ముట్టడికి వెళ్తున్న దేవరకొండ, చందంపేట బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో మాజీ ఎంపీపీ చింతపల్లి సుభాశ్‌గౌడ్, మాజీ సర్పంచుల ఫోరం రాష్ట్ర నాయకుడు జర్పుల లోక్యానాయక్, బొడ్డుపల్లి కృష్ణ, మాజీ ఎంపీటీసీ బాలవర్ధిరాజు, గోసుల శివ, శ్రీశైలం, రామచంద్రంగౌడ్, రామకోటి ఉన్నారు.
- హాలియా : అనుముల మండలానికి చెందిన బీఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వర్రా వెంకట్‌రెడ్డి, పార్టీ పట్టణాధ్యక్షుడు వడ్డె సతీశ్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు సైదాచారి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సురభి రాంబాబును పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.
- చిట్యాల : మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, సింగిల్ విండో వైస్ చైర్మన్ మెండె సైదులు, బీఆర్ఎస్ నాయకులు ఆగు అశోక్, కోనేటి ఎల్లయ్య, సైదులు, బీజేపీ నాయకులు గంజి గోవర్ధన్, చకిలంమెట్ల అశోక్, మహాలింగంను పోలీసులు అరెస్ట్ చేశారు.
- తిప్పర్తి : మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు వెంకట్‌రెడ్డి, కొమ్ముగిరి, గుండెబోయిన రామచంద్రును పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు.

త్రిపురారం : పోలీసుల అదుపులో ఉన్న బీఆర్ఎస్, సీపీఎం నాయకులు

దేవరకొండ పోలీసుల నిర్బంధంలో ఉన్న బీఆర్ఎస్ నాయకులు

మాడ్గులపల్లిలో సీపీఎం నాయకులను అరెస్ట్ చేసిన పోలీసులు

విద్యార్థుల జీవితాన్ని తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే

- కలెక్టర్ నారాయణరెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ నారాయణరెడ్డి

రామగిరి, సెప్టెంబర్ 19 : విద్యార్థుల జీవితాన్ని తీర్చిదిద్దే అవకాశం ఉపాధ్యాయులకే ఉందని, వారు విద్యార్థులకు క్రమశిక్షణ, నైతిక విలువలు నేర్పించారించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి సూచించారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్స్, కేజీబీవీ ఎస్ఓలకు గురువారం నల్లగొండలోని చర్లపల్లిలోగల డీవీఎం కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్‌లో నిర్వహించిన విద్యాకార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉత్తమ పనితీరు, విద్యార్థులకు కరిక్యూలమ్, కో కరిక్యూలమ్ అంశాలలను కొత్త విధానంలో బోధిస్తే జీవితంలో ఆ టీచర్‌ను విద్యార్థులు మర్చిపోరన్నారు. ప్రభుత్వ పాఠశాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించుకుంటూ ఉన్న వనరులు, బోధనాసామగ్రితో ఉత్తమ విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈ సంవత్సరం పదో తరగతిలో 100శాతం ఫలితాలు వచ్చేలా కృషి చేయాలన్నారు. గత 20 సంవత్సరాల క్రితం నల్లగొండ జిల్లాలో ఎంత మంది ఉపాధ్యాయులు పనిచేసేవారు..? ప్రస్తుతం ఎంత మంది పనిచేస్తున్నారని డీఈఓని కలెక్టర్ ప్రశ్నించగా ఆయన తడబడ్డారు. అంతకు ముందు డీఈఓ భిక్షపతి పలు అంశాలపై మాట్లాడారు. సమావేశంలో నల్లగొండ, దేవరకొండ, మిర్యాలగూడ ఎంఈఓలు అరుంధతి, బాలజీనాయక్, మాతృనాయక్, జిల్లా కామన్ బోర్డు కార్యదర్శి కొమ్ము శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.

దేవరకొండ నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే బాలూనాయక్


ప్రహరీ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బాలూనాయక్

చందంపేట(దేవరకొండ), సెప్టెంబర్ 19 : దేవరకొండ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అన్నారు. గురువారం పట్టణంలోని 15వ వార్డులో ఎంజీఎఫ్ నిధులు రూ.3.50 లక్షలతో వృద్ధాశ్రమ ప్రహరీ నిర్మాణం, 11వ వార్డులో రూ.5 లక్షలతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు, 7వ వార్డులోని ఎల్ఐసీ కాలనీలో మిషన్ భగీరథ పైప్‌లైన్ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరకొండ మండలంలో పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. అన్ని వార్డుల్లో పర్యటించి సమస్యలు పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అనంతరం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో పాల్గొని రోడ్లను శుభ్రం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, కమిషన్ భాస్కర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు యూనుస్, వైస్ చైర్మన్ రాహత్‌అలీ, మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు, హనుమంతు వెంకటేశ్‌గౌడ్, హరికృష్ణ, కొర్ర రాంసింగ్‌నాయక్ పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

చందంపేట మండలానికి చెందిన 22 మందికి మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే అందించారు. ఆర్డీఓ శ్రీరాములు, తాసీల్దార్ శ్రీనివాస్, మాజీ ఎంపీపీ పార్వదాచందునాయక్, మాజీ జడ్పీటీసీ బుజ్జిలచ్చిరాంనాయక్, నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడికి మాజీ ఎమ్మెల్యే కిశోర్ పరామర్శ

మాదారంలో గంగమ్మ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కిశోర్‌కుమార్

శాలిగౌరారం, సెప్టెంబర్ 19 : మండలంలోని మాదారం కలాన్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు నోముల పరమేశ్ నానమ్మ గంగమ్మ ఇటీవల మృతి చెందింది. గురువారం తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ వారి ఇంటికి వెళ్లి గంగమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఐతగోని వెంకన్నగౌడ్, కట్టా వెంకట్‌రెడ్డి, గుండా శ్రీనివాస్, జెర్రిపోతుల చంద్రమౌళిగౌడ్, మాజీ సర్పంచ్ మంజుల, దుబ్బ వెంకన్న, అక్కెనపెల్లి శ్రీరాములు, చింతల శంకర్, నోముల శ్రీనివాస్, అశోక్‌రెడ్డి, మామిడి రమేశ్, అంబాల కృష్ణమూర్తిగౌడ్, తీగల వెంకన్న, కుంభం రమేశ్, చెలకాని కొమరయ్య ఉన్నారు.

పట్టణ ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- మున్సిపల్ కమిషనర్ ముసాబ్ అహ్మద్

మొక్క నాటుతున్న మున్సిపల్ కమిషనర్ ముసాబ్ అహ్మద్

నీలగిరి, సెప్టెంబర్19 : ప్రజలు తమ ఇంటిచుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ సూచించారు. గురువారం నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం 25వ వార్డులోని పబ్లిక్ టాయిలెట్లను పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సీపీఓ వెంకటేశ్వర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్ గడ్డం శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి : డీఎస్పీ

రామగిరి, సెప్టెంబర్19 : యువత, విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని డీఎస్పీ శివరాంరెడ్డి అన్నారు. నల్లగొండలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలో గురువారం మాదక ద్రవ్యాల నిర్మూలన, సైబర్ క్రైంపై విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సెల్‌ఫోన్‌కు వచ్చే అనవసరమైన లింక్‌లను ఓపెన్ చేయవద్దని, ఓటీపీలు వేరే వారికి చెప్పవద్దని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నర్సింహారావు, ఎస్ఐ సైదాబాబు, అధ్యాపకులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

CHANGE OF NAME
I. ABDUL SATTAR, S/o. Abdul Jabbar (Old Name), R/o. H.No.8-1-970 CS1, Sathish Nagar, Nalgonda Town & Dist, Telangana, I have changed my name as ABDUL SATHAR MAHMAD, S/o.Abdul Jabbar (New Name).
NLG -

CHANGE OF NAME
I. JELLA RENAIAH, S/o. NARAIAH (Old Name), R/o. H.No.1-04, Thurupupally (V), Devarakonda (M), Nalgonda (Dist), I have changed my name as JELLA RENU GOUD, S/o.NARAIAH (New Name).
NLG -

డాక్యుమెంట్స్ పోయినది
సిలివేరు హేమలత, W/o. సిలివేరు జ్ఞానేశ్వరగిరి, R/o.నార్కట్‌పల్లి గ్రామము & మండలము, నల్లగొండ జిల్లా, నాకు సంబంధించిన రిజిస్టర్డ్ సేల్ డీడ్ ఒరిజినల్ డాక్యుమెంట్ No.11104/2006, 984/1981, 517/1989, 22BKIV/2008, (సర్వే నెం.125,126) గలవి నేను నార్కట్‌పల్లిలో బైక్‌పై ప్రయాణిస్తుండగా పోయినవి. దొరికినవారు సంప్ర॥9848083954.
NLG-

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ సమాచార కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | కొండమల్లేపల్లి : 9182777630 | చండంపేట : 9182777630
మిర్యాలగూడ : 9182777059 | తిప్పర్తి : 9182777106 | చిట్యాల : 9182777630

గురుకుల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

కొండమల్లేపల్లి :నిరసన తెలుపుతున్న గురుకుల ఉపాధ్యాయులు

కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 19 : గురుకుల పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ బక్కా శ్రీనివాసచారి డిమాండ్ చేశారు. గురువారం కొండమల్లేపల్లి గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సంఘం మండల నాయకులు చిన్న ముత్యాలు, నాగార్జున, ప్రిన్సిపాల్ శౌరీ, వైస్ ప్రిన్సిపాల్ సరిత, ఉపాధ్యాయులు దివ్య, కవిత, లలిత, హైమావతి, నవనీతమ్మ, శీరీష పాల్గొన్నారు.

గురుకుల ఉపాధ్యాయుల నిరసన

హాలియా : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ హాలియాలోని మహాత్మా జ్యోతిరావుపూలే గురుకులం, నల్లగొండ ఎస్ఎల్‌బీసీలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో గురువారం మధ్యాహ్న భోజన సమయంలో ఉపాధ్యాయులు, అటెండర్లు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి రమాదేవి మాట్లాడుతూ గురుకుల పాఠశాలల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, సమయపాలన, విద్యార్థులపై ఒత్తిడి పెంచేలా ఉన్న టైం టేబుల్‌ను సవరించాలని, మౌళిక సదుపాయాలు కల్పించాలని, గురుకుల ఉపాధ్యాయులకు 010 పద్దు కింద వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక ఉద్యమాన్ని ఉధృతం చేయాలి

- ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కన్వీనర్ చెన్నయ్య

మాల మహానాడు కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న చెన్నయ్య

నీలగిరి, సెప్టెంబర్19 : ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ జి. చెన్నయ్య అన్నారు. గురువారం మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు లకుమాల మధుబాబు ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాల ఉద్యోగస్తులు, కవులు, కళాకారులు, అంబేద్కర్ వాదులు కలిసి కట్టుగా పోరాటంలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు బూర్గుల వెంకటేశ్వర్లు, గోసోజు రమేశ్‌బాబు, హసన్, కోటేశ్వర్‌రావు, సావిత్రి, గోలి సైదులు, యాదగిరి పాల్గొన్నారు.

ఐలమ్మ విగ్రహం వద్దే జయంతి ఉత్సవాలు నిర్వహించాలి

కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న రజక సంఘం నాయకులు

నల్లగొండ రూరల్, సెప్టెంబర్ 19 : ఈ నెల 26న చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలు జిల్లా కేంద్రంలోని రజక భవన్ వద్ద ఉన్న ఐలమ్మ విగ్రహం వద్ద అధికారికంగా నిర్వహించాలని కోరుతూ గురువారం జాతీయ ఎంబీసీ సంఘాల సమితి, రజక సంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్ సి.నారాయణరెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎంబీసీ జాతీయ కన్వీనర్ కొండూరు సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే ఐలమ్మ జయంతి ఉత్సవాలకు జిల్లాలోని రజకులు, ఎంబీసీలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వినతి పత్రం అందించిన వారిలో రజక సంఘాల నాయకులు చిలుక రాజు చెన్నయ్య, సతీశ్, పగిళ్ల సైదులు, చింతల వెంకన్న, నగేశ్, వెంకన్న ఉన్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

మిర్యాలగూడ రూరల్ : మండలంలోని జటావత్‌తండాకు చెందిన జటావత్ కాంతి (61)ఈ నెల 18న పొలంవద్దకు కాలినడకన వెళ్తుండగాఅదే తండాకు చెందిన జటావత్ నవీన్ బైక్‌పై వస్తూ ఆమెను ఢీకొట్టాడు. గాయపడిన ఆమెను మిర్యాలగూడ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. చికిత్స పొందుకు గురువారం మృతి చెందినట్లు రూరల్ ఏఎస్ఐ రాములనాయక్ తెలిపారు. మృతురాలికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

వెల్ఫేర్ బోర్డులో అడ్వైజరీ కమిటీని నియమించాలి :సీఐటీయూ

నల్లగొండ రూరల్, సెప్టెంబర్ 19: వెల్ఫేర్ బోర్డుకు కేటాయించిన నిధులు దారిమళ్లకుండా అడ్వైజరీ కమిటీని నియమించాలని బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా ఉపాధ్యక్షుడు పోలె సత్యనారాయణ డిమాండ్ చేశారు. గురువారం నల్లగొండ మండలంలోని అప్పాజిపేట గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద యూనియన్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో కార్మికుల ప్రమాద బీమాకు సంబంధించిన స్కీములను ప్రైవేటు ఇన్సూరెన్స్ సంస్థలకు అప్పగించకుండా వెల్ఫేర్‌బోర్డు ద్వారానే నిర్వహించాలని కోరుతూ సంతాకల సేకరణ నిర్వహించారు. కార్యక్రమంలో యూనియన్ గ్రామశాఖ అధ్యక్షుడు కాసర్ల వెంకన్న, మురళి, బొప్పని వెంకన్న, పోలె సైదులు, శంకరయ్య, మహేందర్, రేణుక, సంధ్య, చంద్రయ్య, శ్రీను పాల్గొన్నారు.

కారును టిప్పర్ ఢీకొని ఇద్దరికి గాయాలు

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 19 : కారును టిప్పర్ ఢీకొనడంతో ఇద్దరికి గాయాలైన ఘటన గురువారం 65వ నంబర్ జాతీయ రహదారిపై గోపలాయపల్లి ఆర్చి వద్ద చోటు చేసుకుంది. విజయవాడ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న కారును టిప్పర్ వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరికి గాయాలయ్యాయి. కారు రోడ్డుపై అడ్డంగా పడిపోవడంతో సుమారు గంటపాటు ట్రాఫిక్ నిలిచిపోయింది. ఎస్ఐ క్రాంతికుమార్ ఘటనా స్థలానికి చేరుకొని కారును పక్కకు జరిపించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

నాగార్జునసాగర్‌కు తగ్గిన ఇన్‌ఫ్లో

- క్రస్టుగేట్లు మూసివేత

నందికొండ, సెప్టెంబర్ 19 : నాగార్జునసాగర్ రిజర్వాయర్‌కు శ్రీశైలం నుంచి ఇన్‌ఫ్లో తగ్గడంతో డ్యాం క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదలను ఎన్నెస్పీ అధికారులు గురువారం నిలిపివేశారు. సాగర్ ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటి మట్టం 590 అడుగులకు గానూ గురువారం 589.70 అడుగుల(311.1486 టీఎంసీలు) మేర నీరు నిల్వ ఉంది. ఎడమ కాల్వ ద్వారా 4,613 క్యూసెక్కులు, కుడికాల్వ ద్వారా 2,236, ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 28,907, వరద కాల్వ ద్వారా 600, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1800 క్యూసెక్కుల నీటి విడుదల కొనసాగుతున్నది. మొత్తం 38, 156 క్యూసెక్కుల అవుట్‌ఫ్లో కొనసాగుతుండగా అదే స్థాయిలో ఇన్‌ఫ్లో వచ్చి చేరుతున్నది.

28లోగా ఇన్‌స్పెక్టర్ నామినేషన్లు పూర్తి చేయాలి : డీఈఓ

రామగిరి, సెప్టెంబర్ 19: ఇన్‌స్పెక్టర్ -మనక్ నామినేషన్ల గడువును ప్రభుత్వం అక్టోబర్ 15వరకు పొడిగించినందున ఇప్పటి వరకు నామినేషన్ చేయని పాఠశాలలు 100 శాతం పూర్తి చేయాలని డీఈఓ బి.భిక్షపతి గురువారం ఒక ప్రకటనలో సూచించారు. ఎంఈఓలు, మండల నోడల్ అధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధతో అందరిని చైతన్యం చేయాలని, ఈ నెల 28లోగా జిల్లాలో నామినేషన్స్ పూర్తి చేయాలని కోరారు. క్లస్టర్ రిసోర్స్‌పర్సన్లు (సీఆర్‌పీ) తమ పరిధిలో నామినేషన్స్ నమోదు చేయని పాఠశాలలకు అవగాహన కల్పించి పూర్తి చేయించాలన్నారు. వివరాలకు జిల్లా సైన్స్ అధికారి వనం లక్ష్మీపతి సెల్: 9848578845ను సంప్రదించాలని సూచించారు.

నేడు పోస్టర్ మేల పోటీలు : డీఈఓ

రామగిరి, సెప్టెంబర్ 19: జిల్లా విద్యాశాఖ, తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సహకారంతో కౌమార విద్యపై శుక్రవారం ఉపాధ్యాయులకు శిక్షణ, విద్యార్థులకు పోస్టర్ మేల పోటీలు నిర్వహిస్తున్నట్లు డీఈఓ భిక్షపతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకోసం ఎంపికైన ఉపాధ్యాయులు, విద్యార్థులు నల్లగొండ డైట్‌లో ఉదయం 10గంటలకు హాజరు కావాలని సూచించారు.

ప్రతిభా క్రీడాకారుల వివరాల సేకరణ

నల్లగొండ రూరల్, సెప్టెంబర్ 19: జిల్లాలోని ప్రతిభగల క్రీడాకారుల వివరాలు సేకరిస్తున్నట్లు జిల్లా యువజన, క్రీడలశాఖ అధికారి విష్ణుమూర్తిగౌడ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2019 జనవరి నుంచి ఇప్పటి వరకు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబర్చిన క్రీడాకారులు తమ వివరాలు, సర్టిఫికెట్లు, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోను జతపర్చి ఈ నెల 25లోగా జిల్లా క్రీడల కార్యాలయంలో అందిచాలని సూచించారు.

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రైతులకు సాగునీరందించడంలో మంత్రులు విఫలం

- హెలికాప్టర్‌లో చక్కర్లు కొట్టడమే తప్ప ప్రజా సంక్షేమంపై పట్టింపు లేదు
- మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 19 : నాగార్జున సాగర్ ప్రాజెక్టు గేట్ల మీదుగా వందల క్యూసెక్కుల నీరు వృథాగా పోయి సముద్రంలో కలుస్తున్నా జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులు చూస్తున్నారే తప్ప ఆయకట్టుకు సాగునీరందించడంలో పూర్తిగా విఫలమయ్యారని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. గురువారం స్థానిక పట్టణ కేంద్రంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సాగునీరందించడంతో పాటు వారికి సంక్షేమ పథకాలు అందించారన్నారు. అప్పుడు రైతులు ఎలాంటి ఆందోళన చేయలేదని, ఇప్పుడు నీటి కోసం రోడ్డెక్కే పరిస్థితి రైతాంగానికి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతి పూర్తిగా సహకరిస్తూ పుష్కలంగా నీళ్లు ఉన్నా నల్లగొండ జిల్లాలో సాగు నీటికి సంబంధించిన రివ్యూ జరుగకపోవడం శోచనీయమన్నారు. మంత్రులు చీటికి మాటికి హెలికాప్టర్లలో చక్కర్లు కొట్టడం తప్ప ప్రజా సంక్షేమంపై పట్టింపు లేదన్నారు. రిపేర్‌కు వచ్చిన ఏఎంఆర్పీ మోటార్లను ఇప్పటి వరకు రిపేర్ చేయకపోవడం సరికాద